**Solar Energy Charity**
Helping Relieve Poverty Though The Provision of Solar Energy. Join Us!
Public Service Ads by Google



# వీక్షకుల తీర్పు

May 24th, 2010

పాడుతా పరువు తీయగా

ఈటీవీలో గత కొంతకాలంగా ప్రతి సోమవారం రాత్రి 9.30 గంటలకు ప్రసారమవుతున్న 'పాడుతా తీయగా' కార్యక్రమాన్ని దాదాపుగా ప్రారంభంనుండి వీక్షిస్తున్న అఖిలాంధ్ర ప్రేక్షకుల్లో నేనూ ఒకడిని. ఈ టీవీ వారు చాలా ఘనంగా ప్రచారం చేసకుని ఎపిలో 23 జిల్లాల్లో తిరిగి ఔత్సాహిక గాయనీ గాయకులకు జిల్లాలవారీగా పాటల పోటీలు పెట్టి 23 జిల్లాలనుండి 23మంది గాయనీ గాయకులను సెలక్టు చేసుకుని ఒక శుభముహూర్తంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంతోషం. కార్యక్రమ నిర్వహణకోసం తీరుబడిగా వున్న ప్రముఖ గాయకుడు ఎస్‌పి బాల సుబ్రహ్మణ్యంగారిని ఎంచుకుని వారికి పని కల్పించారు. సంతోషం. ఈ కార్యక్రమానికి కాల్గేట్ సురక్ష వారు మరింకెందరో ప్రాయోజకులుగా వున్నారు. కాబట్టి కాసులకేం లోటుండదు. పైగా ప్రధమ, ద్వితీయ బహుమతులుగా పది, ఐదు లక్షలు ప్రకటించారు. 23 జిల్లాల గాయకులు ప్రతివారం బహుమతులకోసం తమ శక్తినంతా వెచ్చించి రకరకాల చక్కని పాటలు పాడి వారి వారి ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. మొదట్లో ఎలిమినేట్ అయిన వారికి పెద్ద బాధ వుండకపోవచ్చు. ఏదో మన శక్తికొద్దీ శ్రమపడి టీవీలో పాడాము అని ఒక అవకాశం దొరికినందుకు సంతోషబడి ఉండవచ్చు. కానీ రానురాను కార్యక్రమం ముగింపు దశకు చేరుకుంటున్న (ఇంకా 12 మంది వున్నారు) ఈ ఎలిమినేషన్ బారిన పడేవారు ఇన్నివారాలు ఈటీవీకి వచ్చి గంటలకొద్దీ సమయం వెచ్చించి స్వంత డబ్బులు ఖర్చుపెట్టుకుని చివరకు గుడ్లనీరు కుక్కుకుంటూనో, గత కొన్నివారాలుగా ఎంతో ఘనంగా పాడిన గొంతు ఎలిమినేషన్ అనేసరికి డుగ్గుత్తికతో నిష్క్రమించడం చాలా దారుణం. దీనికితోడు 'బీ బ్రేవ్' జీవితంలో ఇది చివర కాదు, నాంది అని ఇంకా ఎవేవో శుష్కప్రియాలు ఘనత వహించిన 'బాలు'గారు చక్కగా చెప్తారు. ఈ కార్యక్రమ నిర్వహణకు ఆయన తన ఘనతకు తగ్గ పారితోషికం లేకుండా చేస్తారని నేను అనుకోను. ఇక కార్యక్రమానికి వచ్చే అతిథులు వారి వారి ఘనతనుబట్టి తగువిధంగా సత్కారాలు, కైవారాలు పొందుతునే వున్నారు. ఇక వచ్చిన అతిథుల్లో కొందరు మరియు నిర్వాహకులు (శ్రీమాన్ బాలు) ఒకరికొకరు చేసుకునే కైవారాలు ఒక్కోసారి విసుగుపుట్టిస్తున్నాయి.పాట పూర్తి అయిన తర్వాత వచ్చిన అతిథులు ముఖ్యంగా సంగీత దర్శకులు మెచ్చుకున్నా కూడా వారిని వారించి శ్రీమాన్ బాలు చేసే కామెంట్స్ హుందాగా లేకుండా వారిని కుళ్లబొడవడం సినిమాలో ఎస్వీరంగారావు చెప్పినట్టు) ఏపాటకైనా ఒకేవిధంగా డప్పుకొట్టే ఆర్కెస్ట్రా (ఇదీ బాలుగారి టీమేనా?) తమ వాద్య పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి. ముఖ్యంగా పాత పాటల విషయంలో. పాపం వార్ని పల్లెత్తు మాట అనరు శ్రీమాన్ బాలు.కార్యక్రమాల నిర్వహణ, బహుమతుల నిర్ణయం ఈటీవీ మరియు వారి ప్రాయోజకుల ఇష్టం. కానీ ప్రధమ, ద్వితీయ బహుమతులు పదిలక్షలు, ఐదు లక్షలు బదులు ఐదులక్షలు, మూడు లక్షలు చేసి పాట పాడిన ప్రతి వారికి కనీసం ఒక పాతికవేలయినా ఇచ్చి వుంటే వారికి కనీసం ఖర్చులయినా గిట్టుబాటై ఎలిమినేట్ అయినా కొంతైనా ఊరట లభించేది. ఎలాగూ 15 లక్షలు ప్రైజ్‌మనీ ప్రకటించారు కాబట్టి అన్నీ దాన్లోనే సర్దుబాటు అయ్యేవి అనిపిస్తుంది. అది కుదరదనుకోండి 21 జిల్లాలవారికి ( రెండు జిల్లాలకు రెండు ప్రైజులు పోగా) మిగిలేవి శ్రీ బాలుగారి శుష్కప్రియాలు-ఈటీవీ వారి శూన్య హస్తాలు. శభాష్!

- పి.వి.ఎం.ఎల్.నరసింహారావు,

జగ్గయ్యపేట

వేటూరికి నిజమైన నివాళి

వేటూరికి ఘన నివాళి అర్పించిన చానళ్లుసుప్రసిద్ధ సినీ గేయరచయిత వేటూరి సుందరరామ్మూర్తికి తెలుగు న్యూస్, మ్యూజిక్ చానళ్ళు ఘననివాళిని అర్పించాయి. ఆదివారం రాత్రి తొమ్మిదిన్నర గంటలకు వేటూరి తుదిశ్వాస వదిలారనే వార్త ప్రసారమైన అరగంటకే దాదాపు చానళ్ళన్ని వేటూరి సినీ ప్రస్థానంపై ప్రత్యేక కార్యక్రమాలతో ఆయనకు నివాళి అర్పించాయి. ఇటీవల వేటూరి 74 వసంతాలను పూర్తి చేసుకొని 75వ ఏటా ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకుని రూపొందించిన ప్రత్యేక కార్యక్రమాలను చానళ్లు పునర్ ప్రసారం చేశాయి. ఈ విషయంలో మిగతా చానళ్ళకంటే ఈటీవి-2 ప్రసారం చేసిన కార్యక్రమం హైలెట్‌గా నిలిచింది. ప్రముఖుల జీవన ప్రస్థానాలపై ఈటీవీ-2లో ప్రసారమయ్యే 'మార్గదర్శి'లో వేటూరిపై రూపొందించిన ఎపిసోడ్‌ను పునర్ ప్రసారం చేసింది. ఇది వేటూరి జీవితాన్ని సమగ్రంగా అవిష్కరించిందని చెప్పవచ్చు. అలాగే ఇదే చానల్‌లో ప్రసారమైన 'ఝుమ్మంది నాదం' కార్యక్రమంలో వేటూరి పాల్గొని, సంగీతాభిమానులు ఆయనతో జరిపిన ముఖాముఖి ఇంటర్వ్యూను పునర్ ప్రసారం చేయడంతో, ఆయన తుది శ్వాస వదిలిన క్షణాన ఆయన మాటల్ని స్వయంగా వినే భాగ్యం సంగీతాభిమానులకు కలిగింది. వేటూరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తాజాగా సాక్షి, టీవీ-9లో ప్రసారం చేసిన ఇంటర్వ్యూలను ఈ సందర్భంగా పునర్ ప్రసారం చేశాయి. అలాగే సినీరంగ ప్రముఖులకు వేటూరితో ఉన్న అనుబంధాన్ని వారి మాటల్లోనే చెప్పించాయి. జాతీయ అవార్డు అందుకున్న వేటూరి 'మాతృదేవోభవ' చిత్రానికి రాసిన 'రాలిపోయే పువ్వా నీకు, రాగాలెందుకే' పాటను బ్యాక్‌గ్రౌండ్‌గా ప్లేచేస్తూ, ఇదే చిత్రంలోని మరోపాట 'వేణువై వచ్చాను భువనానికి, గాలినై వెళుతాను గగనానికి' అనే పాటతో చానళ్లు



**Kiva Microfinance**
"Loans that Change Lives." Make a Difference and Lend Today!
www.kiva.org

అర్పించిన ఘన నివాళి వేటూరి అభిమానులనే కాకుండా, సంగీతాభిమానులను కంటతడి పెట్టించాయి.
-చంద్రశేఖర్, మహబూబ్‌నగర్
శేఖర్‌బాబు, కడియం(తూర్పుగోదారి జిల్లా)
బి.సతీష్‌బాబు, అమలాపురం
రాజేందర్, విజయవాడ
సంతోష్, కరీంనగర్

భక్తి పాటలకు
ప్రాధాన్యత ఇవ్వాలి

నేడు ప్రసారం అవుతున్న వివిధ తెలుగు ఛానళ్లలో భక్తిపాటలకు ప్రాధాన్యత తగ్గడంతో ఆధ్యాత్మిక భక్తి భావాలు కలవారు తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారు. ప్రేక్షకులు అధికంగా చూసే జెమిని, తేజ, మాటీవీ, ఈటీవీలలో ఏదో రాత్రి వేళ, ఉదయం వేళలలో భక్తిపాటలు వేస్తున్నారు.
ఆ సమయంలో వీక్షకులు ఎవరూ ఆ ఛానళ్లను చూడలేరు. అలాగే ప్రతిరోజు వివిధ ఛానళ్లలో వచ్చే సినిమాలలో ఏ ఒక్క భక్తి సినిమా ప్రసారం చేయడంలేదు.
ఇప్పటికైనా ఆయా ఛానళ్ల యాజమాన్యాలు ప్రతిరోజు రాత్రివేళ కాకుండా పగటి వేళలో భక్తిపాటలు ప్రసారం చేయడమే కాకుండా భక్తి సినిమాలను ప్రసారం చేయాలి.
-కామిడి సతీష్‌రెడ్డి, పరకాల, వరంగల్

VIEW ARCHIVES ADD THIS EMAIL PRINT

Releated Articles

- ఛానెళ్ల సొంత డబ్బా ఎంతకాలం?
- బుల్లితెలపై జయప్రదం
- సెలబ్రెటీ చెఫ్
- వీక్షకుల తీర్పు
- పవిత్ర బంధం

## Post new comment

Your name: Anonymous

E-mail:
The content of this field is kept private and will not be shown publicly.

Homepage:

Comment: *

**CAPTCHA**

This question is for testing whether you are a human visitor and to prevent automated spam submissions.

Math question: * 1 + 2 =
Solve this simple math problem and enter the result. E.g. for 1+3, enter 4.

Save Preview

Public Service Ads by Google

Poll

**ఓదార్పుయాత్ర పేరిట వైఎస్ జగన్ పర్యటిస్తే తెలంగాణ వాదం తగ్గుతుందా..?:**

- అవును
- కాదు

Vote




ఈ వత్సరంలో అధికభాగం గురుడు మీనరాశిలో సంచరించడంతోపాటు శని కన్యలో, రాహుకేతువులుకూడా ద్విస్వభావ రాశుల్లో ఉండడంవల్ల విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఉన్నత ప్రమాణాలు పాటించడం, సాంకేతికపరంగా గణనీయమైన ప్రగతిని, నవ్

**Solar Energy Charity**
Helping Relieve Poverty Though The Provision of Solar Energy. Join Us!
www.Solar-Aid.org
Public Service Ads by Google

హోమ్ Deccan Chronicle Asian Age Financial Chronicle Advertise with us Contact Us Feedback

The site is best viewed with Internet Explorer 6.0 or higher; Firefox 2.0 or higher at a minimum screen resolution of 1024*768